10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# ఆదివారం ఆగమాగం

## చికెన్ తినేందుకు భయపడుతున్న జనం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం వచ్చిందంటే చాలు.. ముక్క ఉడకాల్సిందే..! అది గాంధీ జయంతి రోజైనా.. రిపబ్లిక్ డే అయినా ఏదో ఓ రూపంలో చికెన్ తినటం పరిపాటి. చికెన్ సెంటర్లు బంద్ ఉంటే ముందే తెచ్చి పెట్టుకొంటారు. అయితే ఈ ఐతారం పప్పు చారు.. పచ్చిపులుసే గతయ్యేలా ఉంది. ఒక్క హైదరాబాద్ లోనే ప్రతి రోజూ 10 లక్షల కిలోల చికెన్ వినియోగమవుతోంది. ఆదివారమైతే అది కాస్తా 20 లక్షల కిలోల వరకు వెళ్తు ంది. ఇటీవల బర్డ్ ఫ్లూ వస్తుందనే ప్రచారం నేపథ్యంలో ప్రజలు క్రమంగా చికెన్ కు దూరమయ్యారు. కోడికూర తినేందుకు జంకుతున్నారు. నవతరం కూడా మటన్ కన్నా చికెనే ఎక్కువ తింటోంది. ఎంత పెద్ద ఫంక్షన్ చేసిన మటన్ తో పాటు చికెన్ మస్ట్ అనే

-2లో

## కృషి పట్టుదల.. లక్ష్యాన్ని చేరుస్తుంది: కలెక్టర్ గౌతమ్..

బోగారంలోని జ్యోతిబాపూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..




-3 లో



# ఫోన్ ట్యాపింగ్ కథ కంచికేనా..?

**హైదరాబాద్, పెన్ పవర్ ఫిబ్రవరి 15,** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుకు ఊరట లభించింది. పలు దఫాలుగా విచారణ చేపట్టిన నాంపల్లి సెషన్స్ కోర్టు ప్రణీత్‌రావుకు బెయిల్ మంజూరు చేసింది. ప్రణీత్‌రావు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై లాయర్ ఉమామహేశ్వరరావు ఫిబ్రవరి 11న ప్రతీణ్ రావు తరఫున వాదనలు వినిపించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి విచారణకు హాజరుకాకపోవడంతో పీపీ వాదనల కోసం విచారణ నేటికి వాయిదా వేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఇతర నిందితులకు కోర్టులు బెయిల్ ఇచ్చాయని, ప్రస్తుతం ప్రణీత్ రావు ఒక్కరై జైలులో ఉన్నాయని లాయర్ ఉమామహేశ్వర రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ అడిషినల్ ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావులకు తెలంగాణ హైకోర్టు జనవరి 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మరో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిందని వాదనలు వినిపించారు. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై ఇరువైపుల వాదనలు విన్న జడ్జీ జస్టిస్ రమాకాంత్ రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేశారు.

-2లో

## సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో పార్టీ అగ్రనేతను - మిగతా 2లో...

# రేపు సామాజిక సేవా కార్యక్రమాలకు కేటీఆర్ పిలుపు

- 17వ తేదీన కేసీఆర్ పుట్టిన రోజు
- రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు
- రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం చేయాలన్న కేటీఆర్



-2 లో

# అమ్మాయి చేతిలో చిత్తుగా ఓడినా సిగ్గు రాలేదా..?

## ఎర్రబెల్లిపై విప్ ఆది శ్రీనివాస్ ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న అమ్మాయి చేతిలో ఓడిపోయినా ఇంకా సిగ్గు రాలేదా అంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-2 లో



## సంగారెడ్డి జిల్లాలో దారుణం.. కూతురిని ప్రేమిస్తున్నాడని యువకుడిని హత్య చేసిన తండ్రి

హైదరాబాద్ పెన్ పవర్:తన కూతురిని ప్రేమిస్తున్నాడనే కోపంతో యువకుడిని బాలిక తండ్రి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మెగ్యానాయక్ తండాలో 9 తరగతి చదువుతున్న ఓ బాలికతో దశరథ్(26) చనువుగా ఉండటంతో బాలిక తండ్రి గోపాల్ అతడిపై కక్ష పెంచుకున్నాడు. తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్న గోపాల్.. తన కూతురుతో సన్నిహితంగా ఉంటున్న దశరథ్ ను అంతమొందించాలనుకున్నాడు. ఈ క్రమంలోనే దశరథ్ ను హత్య చేశాడు గోపాల్. నిజాంపేట మండల శివారు అటవీప్రాంతంలో యువకుడి మృతదేహాన్ని తగలబెట్టినట్టు సమాచారం.

అనంతరం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో గోపాల్ లొంగిపోయాడు. దశరథ్ కుటుంబ సభ్యులు మృతదేహం కోసం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పారు. నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుడు దశరథ్ కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన భర్త నాలుగు రోజులుగా కనిపించడం లేదంటూ మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దశరథ్ ను హత్య చేసినట్లు గోపాల్ అంగీకరించడంతో.. పోలీసులు మృతదేహం కోసం వెతుకుతున్నా

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీజేపీ అనుకూలమా.. వ్యతిరేకమా..?: మంత్రి పొన్నం



హైదరాబాద్ పెన్ పవర్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీజేపీ అనుకూలమా.. వ్యతిరేకమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం క్యాబినెట్ తీర్మానంతో పాటు శాసనసభలో చట్టం తీసుకొస్తామని తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన పొన్నం.. రిజర్వేషన్లకు అనుకూలమో, వ్యతిరేకమో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాము 100% సర్వే జరిగిందని చెప్పలేదని, 3.1 % మిగిలి ఉందని, మొత్తం మూడు లక్షల 54 వేల ఇల్లు మిగిలిపోయాయని చెప్పామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి శుక్రవారం (ఫిబ్రవరి 14) కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో మాట్లాడిన అంశం.. ప్రధాని మోదీ పుట్టుకతో బీసీ కాదని, ఆయన కులం 1994లో చరణ్ దాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మారిందా, లేదా మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్చుకున్నారా అనే అంశాన్ని పక్కన పెడితే.. ఒకప్పుడు మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని తెలిపారు. కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ సహా మిగతా నాయకులు.. ప్రధానమంత్రి కులానికి సంబంధించిన ప్రస్తావన తెచ్చి తెలంగాణ బలహీన వర్గాలకు అన్యాయం చేసే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం సర్వేలో మిగిలిన వారికి 16 వ తేది నుండి 28 తేదీ వరకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొనని వారిని చైతన్యపరిచి తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండాలని చెప్పాలని, అంతేకాని రాజకీయాలు చేయడం తగదని అన్నారు. రిజర్వేషన్లపై శాసన సభలో తీర్మానం చేస్తామని..ఈ ప్రతిపాదనపై ప్రధానమంత్రిని ఒప్పిస్తారా లేదా అని ప్రశ్నించారు. సహకరించకపోతే ప్రధాని కూడా విమర్శించాల్సి వస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కథ కంచికేనా..?

- మొదటి పేజి తరువాయి

బెయిల్ మంజూరు కావడంతో ప్రతీణ్ రావు త్వరలో విడుదల కానున్నారని ఆయన లాయర్ ఉమామహేశ్వరరావ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షనేతల్కెన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దర్యాప్తు మొదలుపెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో ఉన్న 17 కంప్యూటర్లలో మొత్తం 42 హార్డ్ డిస్క్ లను తొలగించి.. వాటి స్థానంలో కొత్తవి అమర్చారు ప్రణీత్ రావు. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఈ విషయాన్ని అంగీకరించారని అధికారులు తెలిపారు. మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ సంబంధించి శకలాలు గుర్తించారు. తమ వివరాలు తెలిసిపోతాయని హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకుని ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మాజీ ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును మొదట అరెస్ట్ చేసింది. విచారణలో తెలిసిన సమాచారం ఆధారంగా అనంతరం అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు సినీ సెలబ్రిటీలు, ఇతర ప్రముఖుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఫోన్లు ట్యాప్ చేసి వారికి సంబంధించిన రాజకీయ, వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారని విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. అయితే ఈ కేసులో ఒక్కొక్కరిగా టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నలకు కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. తాజాగా ప్రణీత్ రావుకు నాంపల్లి సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# అమ్మాయి చేతిలో చిత్తుగా ఓడినా సిగ్గు రాలేదా..?

- మొదటి పేజి తరువాయి

ఫైర్ అయ్యారు. 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని ఎర్రబెల్లి చేసిన వ్యాఖ్యలకు శనివారం (ఫిబ్రవరి 15) ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోతిష్యం చెపుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లికి అంతగా జ్యోతిష్యం తెలిస్తే ఫాంహౌస్‌లో పడుకున్న కేసీఆర్ ఎప్పుడు లేస్తాడో.. అలాగే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో చెప్పాలని సెటైర్ వేశారు. నలభై ఏళ్ల రాజకీయాల్లో ఉండి చిన్న అమ్మాయి చేతిలో చిత్తు గా ఓడిపోయినా సిగ్గు రాలేదా..? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లో ఉన్న ఎర్రబెల్లికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తున్నాయని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేలు గురించి ఎర్రబెల్లి ఆలోచించాల్సిన అవసరం లేదని.. ఇప్పటికే మీ వాళ్లు10 మంది పోయారు. మిగిలిన వారినైనా కాపాడుకోవాలని కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ఓర్వలేకనే ఎర్రబెల్లి విమర్శలు చేస్తున్నారని.. మా ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు లేవని.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థిరంగా ఉందన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ ఒకే సారి చేసిన ఘనత మా ప్రభుత్వానిదేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి హోదాలో ఉండి రాహుల్ గాంధీ పైన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడా చులకన గా మాట్లాడలేదని.. సీఎం వ్యాఖ్యలను బండి సంజయ్ వక్రీకరించి మాట్లాడుతున్నాడని అన్నారు.

### ఆదివారం ఆగమాగం

## చికెన్ తినేందుకు భయపడుతున్న జనం

- మొదటి పేజి తరువాయి

వాతావరణం ఉంటుంది. అయితే బర్డ్ ఫ్లూ నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుంచి కోళ్లు రావడం లేదు. దీనికి తోడు ఇక్కడ ఆల్రెడీ ఉన్న కోళ్లు అమ్ముడు పోవడం లేదు. కొనుగోలు దారులు లేక పోవడంతో మొన్నటి వరకు కిలో రూ. 280 పలికిన కిలో చికెన్ ధర కాస్తా రూ. 100కు పడిపోయింది. అయినా కొనేవారు కరువయ్యారు. మటన్ ధర మండిపోతోంది. హైదరాబాద్ లో కిలో రూ. 840 నుంచి రూ. వెయ్యి వరకు పలుకుతోంది. దీంతో దిగువ మధ్యతరగతి ఇప్పటికే మటన్ కు దూరమైంది. దీంతో ఈ ఆదివారం పప్పుచారు భోజనమే గతి అంటున్నారు.

**చికెన్ బిర్యానీ సేల్స్ డౌన్**

వీకెండ్స్ లో చిల్ అయ్యేందుకు చాలా మంది రెస్టారెంట్లకు వెళ్తుం టారు. ఎక్కవ మంది చికెన్ బిర్యానీ తినేందుకు ఆసక్తి చూపుతారు. ఇప్పుడు ఆ ప్లేస్ లో వెజ్ బిర్యానీ వచ్చి చేరుతోంది. పన్నీర్ బిర్యానీ తినేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## రేపు సామాజిక సేవా కార్యక్రమాలకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా ఎల్లుండి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈనెల 17వ తేదీన పార్టీ శ్రేణులు ఎవరికి తోచిన విధంగా వారు ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి కలిశారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో నిర్వహించిన కుల గణన అంశం కూడా వారి మధ్య చర్చకు వచ్చింది. కుల గణన, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు, తదనంతర పరిణామాలపై చర్చించారని సమాచారం.

పీసీసీ కార్యవర్గ కూర్పుపై కూడా రాహుల్ గాంధీతో చర్చించారని సమాచారం. త్వరలో సూర్యాపేట, గద్వాలలో బహిరంగ సభలను నిర్వహిస్తున్నామని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించారు.

# కృషి పట్టుదల.. లక్ష్యాన్ని చేరుస్తుంది: కలెక్టర్ గౌతమ్..

## బోగారంలోని జ్యోతిబాపూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..






### విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి..

భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ గౌతమ్ ప్రిన్సిపల్‌కు సూచించారు. అవసరమైన మరమ్మత్తులు చేయించేందుకు అయ్యే ఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో కొంచెం కొంచెంగా మినహాయించి మరమ్మత్తులు చేయించాలని నిర్వాహకులకు తెలిపారు. స్కూలులోని వంట శాలను, స్టోర్ రూమ్‌ను కలెక్టర్ కలియతిరిగి పరిశీలించారు. స్టోర్ రూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని కలెక్టర్ గౌతమ్ స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు.. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారాని అడిగి తెలుసుకున్నారు.. శనివారం మెనులో ఏమి వండారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్‌లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.. ఫస్ట్ ఫెజ్ జెఈఈలో 89 శాతం సాధించిన కె.తరుణ్‌ను కలెక్టర్ అభినందించారు. తరుణ్‌కు అవసరమైన స్టడీ మెటిరియల్‌ను, అవసరమైన చేయూతనందించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహాసీల్దారు అశోక్, ఇంఛార్జి ప్రిన్సిపల్ కేశవ, తదితరులు



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,ఫిబ్రవరి 15:**
కృషి, పట్టుదల, క్రమశిక్షణే మిమ్మల్ని విజయానికి చేరవేస్తుందని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ విద్యార్థులకు సూచించారు.. శనివారం కీసర మండలంలోని బోగారంలోని మేడ్చల్, ఖైరతాబాదు, అంబర్‌పేట్‌లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బీసీ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ విద్యార్థులకు సూచించారు.. పదవత తరగతి ప్రతి విద్యార్థితో కలెక్టర్ ముచ్చటించారు.. భవిష్యత్తులో, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.
పాల్గొన్నారు..












## కులగణనలో పాల్గొనలేదా? ఫోన్ చేస్తే ఇంటికి ఎన్యుమరేటర్లు

- కులగణనలో పాల్గొనని వారి కోసం రేపటి నుండి మరోసారి సర్వే
- టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఇంటికే రానున్న ఎన్యుమరేటర్లు
- ఎంపీడీవో కార్యాలయం, వార్డు కార్యాలయాలకు వెళ్లి కూడా నమోదు చేసుకునే వెసులుబాటు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో కుల గణనలో పాల్గొనని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఇదివరకు చేసిన కుల గణన సర్వేలో పాల్గొనని వారికి రేపటి నుండి ఈ నెల 28వ తేదీ వరకు చేసే రీసర్వేలో పాల్గొనాలని ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో మరో వెసులుబాటు కల్పించింది. కుల గణన సర్వే కోసం ఫోన్ చేస్తే ఎన్యుమరేటర్లు వస్తారని తెలిపింది. కుల గణన కోసం టోల్ ఫ్రీ నెంబర్ 040-211-11111ను ఏర్పాటు చేసింది. కుల గణన సర్వే కోసం ఎవరైనా ఫోన్ చేస్తే ఎన్యుమరేటర్లు వారి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేసుకుంటారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు కార్యాలయాలకు వెళ్లి కూడా వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

## ఏ రాష్ట్రంలో మహిళలు మద్యం ఎక్కువగా తాగుతారో తెలుసా?



హైదరాబాద్ పెన్ పవర్:మన దేశంలోని ఏ రాష్ట్రంలో మద్యం ఎక్కువగా తాగే మహిళలు ఉన్నారో మీకు తెలుసా? కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మహిళలు మద్యం ఎక్కువగా సేవించే రాష్ట్రాల్లో అసోం ముందుంది. సర్వే ప్రకారం ఈ జాబితాలో మొదటి మూడు స్థానాల్లో ఈశాన్య రాష్ట్రాలే ఉన్నాయి. అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాల్లో అసోం మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత వరుసగా మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ ఉన్నాయి. దేశవ్యాప్తంగా 15-49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో సగటు మద్యపానం 1.2 శాతం ఉంది. అసోంలో ఇది 16.5 శాతం, మేఘాలయలో 8.7 శాతంగా ఉందని సర్వేలో వెల్లడైంది.

# ఆ దేశంలో బీర్ టిన్లపై గాంధీ ఫోటోలు, సంతకం.. కంపెనీపై నెట్టింట భారతీయుల ఆగ్రహం!




హైదరాబాద్ పెన్ పవర్:మాంసం, మద్యానికి దూరంగా ఉండాలని బోధించిన మన జాతిపిత మహాత్మాగాంధీకి రష్యాలో ఘోర అవమానం జరిగింది. అక్కడ ఓ బీర్ల తయారు చేసే కంపెనీ ఏకంగా బీర్ టిన్లపై గాంధీ ఫోటోలు ముద్రించి విక్రయిస్తోంది. అది కూడా మహాత్ముడి పేరు, సంతకంతో సహా ముద్రించి బీర్ టిన్లను సదరు రష్యన్ బేవరేజ్ సంస్థ అమ్ముతోంది.
రష్యాకు చెందిన రివోర్ట్ అనే కంపెనీ హాజీ ఐపీఏ పేరుతో ఇలా బీర్ టిన్లను విక్రయిస్తోంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. కాగా, రివోర్ట్ కంపెనీ కేవలం గాంధీజీ ఫోటోలతోనే కాకుండా నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్, మదర్ థెరిస్సా వంటి ప్రముఖ నాయకుల పేర్లు, ఫోటోలతో బీర్లు తయారు చేసి, విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో సదరు బీర్ల తయారీ కంపెనీపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
మద్యపానానికి దూరంగా ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడి ఫోటోలను బీర్ల విక్రయాల కోసం ఉపయోగించడం ఏంటని ఫైర్ అవుతున్నారు. ఇక ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఒడిశా మాజీ సీఎం నందిని సత్పతి మనవడు సువర్ణో సత్పతి ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# చెత్త కుప్పను కొనేందుకు సిద్ధమైన వ్యక్తి... కారణం తెలిస్తే ఆశ్చర్యపోతారు!




హైదరాబాద్ పెన్ పవర్:బ్రిటన్ కు చెందిన జేమ్స్ హొవెల్స్ అనే వ్యక్తి ఇప్పుడో చెత్త కుప్పను కొనేందుకు సిద్ధమయ్యాడు. ఏళ్ల తరబడి చెత్త పొరలుపొరలుగా పేరుకుపోయిన ఆ డంపింగ్ యార్డ్ ను అతడేం చేసుకుంటాడు అనుకోకండి. అసలు విషయం తెలిస్తే విస్మయానికి గురవుతారు. జేమ్స్ హొవెల్స్ కార్డిఫ్ నగరానికి 19 కిలోమీటర్ల దూరంలోని న్యూపోర్ట్ పట్టణంలో నివసిస్తున్నాడు. అతడు 2013లో ఒక కంప్యూటర్ హార్డ్ డ్రైవ్ ను పొరపాటున చెత్త కుప్పలో పడేశాడు. ఇంటిని శుభ్రం చేసే క్రమంలో, ఆ హార్డ్ డిస్క్ ఖాళీదని భావించాడు. అయితే, ఆ హార్డ్ డ్రైవ్ లో అతడి బిట్ కాయిన్ కు సంబంధించిన కీ (పాస్ వర్డ్) ఉంది.
ఆ బిట్ కాయిన్ విలువ ఓ మోస్తరుగా ఉండి ఉంటే ఆ హార్డ్ డ్రైవ్ గురించి అతడు పెద్దగా ఆలోచించేవాడు కాదు కానీ... ఆ బిట్ కాయిన్ విలువ అక్షరాలా రూ.6,933 కోట్లు! రోజు రోజుకు బిట్ కాయిన్ విలువ పెరిగిపోతుండడంతో హొవెల్స్ లో ఆశ మొదలైంది. బిట్ కాయిన్ ను యాక్సెస్ చేయాలంటే కీ తప్పనిసరి. దాంతో అతగాడు తన హార్డ్ డ్రైవ్ ను ఆ చెత్త కుప్ప నుంచి తిరిగి తీసుకునేందుకు అనేక విధాలుగా ప్రయత్నించాడు. చెత్త కుప్పను తవ్వుకుంటాను... హార్డ్ డిస్క్ ను వెతుక్కుంటాను అంటూ అధికారులను అనుమతి అడిగితే, వారు నిరాకరించారు. 2021లో అధికారులకు ఏకంగా రూ.600 కోట్లు ఆఫర్ చేశాడు. అయినా అనుమతి దక్కలేదు. చివరికి కోర్టుకు వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. బ్రిటీష్ హైకోర్టులో ఈ కేసు విచారణ కూడా ఆపేశారు. హార్డ్ డిస్క్ అన్వేషణకు కౌన్సిల్ నుంచి అనుమతి ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలంటూ హొవెల్స్ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేశారు.
దాంతో, చివరి ప్రయత్నంగా జేమ్స్ హొవెల్స్ ఆ చెత్త కుప్ప ఉన్న స్థలం మొత్తాన్ని కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నాడు. మరి అతడి ప్రణాళిక ఈసారైన ఫలిస్తుందేమో చూడాలి.

# ఈ ఆకులు ఇలా వాడితే... పిల్లల్లో మంచి ఎదుగుదల!

## పిల్లల్లో శారీరక ఎదుగుదలకు కాల్షియం అత్యావశ్యకం
## కొన్నిరకాల పదార్థాల నుంచే శరీరానికి కాల్షియం అదే అవకాశం
## ఇందుకోసం ఆహారంలో చిన్న మార్పు చేయాలని సూచిస్తున్న నిపుణులు




**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్న పిల్లల్లో శారీరక ఎదుగుదల కోసం ఎన్నో రకాల పోషక పదార్థాలు కావాల్సిందే. అందుకోసం విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్ సహా అని రకాల పోషకాలు ఉండే సమతుల ఆహారం అందించాలి. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు తోడ్పడే వాటిలో కాల్షియం తప్పనిసరిగా అందాలని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శరీరంలో ఎముకల పెరుగుదలకు, బలోపేతానికి ఇది అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేస్తున్నారు.

**మునగ ఆకులతో...**

మన శరీరానికి అవసరమైన పోషకాల్లో చాలా వరకు మునగ ఆకుల నుంచి పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందులోనూ మునగ ఆకుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుందని, ఇది పిల్లల్లో ఎముకల పెరుగుదలకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.

**పిల్లలకు మునగ ఆకులు తినిపించేదెలా?**

మునగ ఆకులను బాగా కడిగి, మంచి నీటిలో వేసి ఉడికించాలని... తర్వాత ఆ నీటిని పిల్లలకు పరగడుపున తాగిస్తే మంచి ప్రయోజనం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు అరటిపండు, పాలకూర, మునగ ఆకులు కలిపి గ్రైండ్ చేసి... అందులో పాలు కలిపి స్మూతీగా చేసి తినిపిస్తే అద్భుతమైన ఆరోగ్యం సొంతమవుతుందని వివరిస్తున్నారు. మునగ ఆకులను దోసకాయ, క్యారెట్ వంటి వాటితో కలిపి జ్యూస్ గా చేసి తాగిస్తే కూడా మంచి ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. ఈ జ్యూస్ ను పిల్లలు నేరుగా తాగలేకపోతే... వడగట్టి, కాస్త తేనె కలిపి ఇస్తే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలు రోజూ నిద్రపోయే ముందు గోరు వెచ్చని పాలలో ఒకట్రెండు స్పూన్ల మునగాకు పొడిని కలిపి తాగించడం వల్ల వారి శరీరానికి తగినంత కాల్షియం అంది... ఎదుగుదల బాగుంటుందని వివరిస్తున్నారు. వివిధ రకాల కూరగాయలతో చేసుకునే సూప్ లలో మునగాకు పొడిని కలపడం వల్ల రుచి పెరగడంతోపాటు ఆరోగ్యానికీ మంచిదని సూచిస్తున్నారు. ఇంట్లో వండుకునే కూరలు, సలాడ్లలో మునగాకును వినియోగించడం వల్ల కూడా మంచి ప్రయోజనం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**ఈ అంశాలు గుర్తుంచుకోండి...**

మునగాకులో ఎన్నో అద్భుత పోషకాలు ఉంటాయని... అవి పిల్లలకే కాదు, పెద్దవారికీ ఎంతో ఆరోగ్యకరమని నిపుణులు చెబుతున్నారు. అయితే కేవలం మునగాకు మాత్రమే సరిపోదని... అన్ని రకాల ఆహారం సమతుల్యంగా ఉండేలా చూసుకోవడం ముఖ్యమని వివరిస్తున్నారు.

# ముగింపు దశకు మహా కుంభమేళా... యోగి ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కీలక సూచన చేశారు. కుంభమేళాను పొడిగించాలన్నారు.

మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వస్తున్నారు. నిన్న సాయంత్రానికి 50 కోట్ల మంది భక్తులకు పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తెలిపింది. కుంభమేళాకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాకు హాజరయ్యేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారని తెలిపారు. కుంభమేళా ఈ నెల 26తో ముగియనుందని, దీనిని మరికొన్ని రోజుల పాటు కొనసాగిస్తే బాగుంటుందని అఖిలేశ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే అందరూ పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

గతంలో మహా కుంభమేళా 75 రోజుల పాటు కొనసాగేదని, ఈసారి తగ్గించారని అన్నారు. చాలామంది కుంభమేళా సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించాలని కోరుకుంటారని, కానీ వ్యవధి తక్కువగా ఉండటంతో అందరికీ సాధ్యం కావడం లేదని అన్నారు. అందుకే మరిన్ని రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

# కేజ్రీవాల్‌కు ఝలక్... బీజేపీలో చేరిన ముగ్గురు ఆమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ మేయర్ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీకి ముగ్గురు కౌన్సిలర్లు షాకిచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. ఇప్పుడు పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బీజేపీలో చేరి ఆమ్ ఆద్మీ పార్టీని దెబ్బ కొట్టారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా వారికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏప్రిల్‌లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. ఆండ్రూస్ గంజ్ కౌన్సిలర్ అనిత బసోయా, హరినగర్ కౌన్సిలర్ నిఖిల్ చాప్రాన, ఆర్కేపురం కౌన్సిలర్ ధర్మవీర్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించిందని ఆయన అన్నారు. కేంద్రం, అసెంబ్లీ తర్వాత మున్సిపల్ స్థాయిల్లో మేయర్ స్థానాన్ని గెలుచుకొని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఢిల్లీ అభివృద్ధికి ఇదే సరైన తరుణమని అన్నారు. ఢిల్లీని క్లీన్ అండ్ గ్రీన్ అండ్ బ్యూటీఫుల్ సిటీగా మార్చేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లు బీజేపీలో చేరారని అన్నారు.

# 2019లో వైసీపీకి పాట పాడి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నా: సింగర్ మంగ్లీ

**హైదరాబాద్ పెన్ పవర్:** 2019 ఎన్నికలకు ముందు వైసీపీకి పాట పాడినందుకు తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని ప్రముఖ గాయని మంగ్లీ అన్నారు. నా పాట ప్రతి ఇంట్లో పండుగ పాట కావాలని, కానీ పార్టీల పాట కాకూడదన్నది తన అభిప్రాయమని అన్నారు. 2024లో ఎన్నికల్లో తాను ఏ పార్టీకి పాటలు పాడలేదని తెలిపారు. తనకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు. దేవుడి కార్యక్రమానికి వెళితే తనపై రాజకీయ పార్టీ ముద్ర వేసి ఆరోపణలు చేయడం సరికాదని ఆమె అన్నారు. ఆమె ఇటీవల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి అరసవల్లి దేవాలయానికి వెళ్లారు. దీంతో టీడీపీ క్యాడర్‌తో పాటు సామాజిక మాధ్యమంలో అసంతృప్తులు వెల్లువెత్తాయి. దీంతో మంగ్లీ బహిరంగ లేఖ రాశారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు తనను సంప్రదిస్తే పాట పాడానని అన్నారు. పాటలు పాడానే తప్ప ఇతర పార్టీలకు సంబంధించిన ఎవరినీ ఒక్కమాట అనలేదని ఆమె అన్నారు. కేవలం వైసీపీకి మాత్రమే తాను పాటలు పాడలేదని, అన్ని పార్టీల లీడర్లకు కూడా పాటలు పాడానని తెలిపారు. వైసీపీకి పాటలు పాడటం వల్ల ఎన్నో అవకాశాలు కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చంద్రబాబుకు పాట పాడానన్నది అవాస్తవమని ఆమె అన్నారు. రాజకీయ లబ్ధి కోసం తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనకు ఎలాంటి రాజకీయ అభిమతాలు లేవని, పక్షపాతాలు లేవని ఆమె అన్నారు. ఏ పార్టీకి తాను ప్రచారకర్తను కానని స్పష్టం చేశారు. తనకు పాటే ముఖ్యమని, తన పాటకు రాజకీయ రంగు పులమొద్దని విజ్ఞప్తి చేశారు.

## ఎరువుల కోసం రైతులెవరు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి పిఏసిఎస్ పరిధి రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందొద్దని, అధికారులతో మాట్లాడి యూరియా కోటాను తెప్పిస్తున్నానని పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు శనివారం తెలిపారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో గల పిఏసిఎస్ ఎరువుల గోదాంను చైర్మన్ రమణారావు శనివారం పరిశీలించి, రైతులతో యూరియా కొరత గురించి వివరించారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చిలుముల రాంచందర్ తో మాట్లాడి యూరియా కొరతను తీర్చాలని చైర్మన్ రమణారావు కోరుతూ వెంటనే నలభై టన్నుల యూరియాను పెగడపల్లి పిఏసిఎస్ కు పంపాలని కోరారు. వెంటనే స్పందించిన వ్యవసాయ శాఖ అధికారి ఆదివారం సాయంత్రం వరకు యూరియాను పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి రమణారావు మాట్లాడుతూ..... రైతులు అవసరం మేరకే యూరియాను తీసుకెళ్లాలని, అనవసరంగా తీసుకెళ్లి యూరియా కొరత సృష్టించొద్దని సూచించారు. ఈ రబీ సీజన్లో 600 టన్నుల యూరియా కోటా మంజూరు ఉండగా, 320 టన్నుల యూరియాను మాత్రమే పెగడపల్లి పిఏసిఎస్ కు అధికారులు పంపారని, వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేశామని, మిగిలిన యూరియా కోసం అధికారులను ఒప్పించి తెప్పిస్తున్నామని, ఎప్పుడు యూరియా వస్తే అప్పుడు వెంటనే రైతులకు పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా రమణారావు తెలిపారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోస్యం చెపుతున్నాడు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మెల్యే గా ఓడిపోయిన తర్వాత ఎర్రబెల్లి దయాకర్ రావు చిలక జ్యోతిష్యం చెపుతున్నాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఎర్రబెల్లి కి అంతగా జ్యోతిష్యం తెలిస్తే ఫాంహౌస్ లో పడుకున్న కేసీఆర్ ఎప్పుడు లేస్తాడో చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ కేసు లో కేటీఆర్ ఎప్పుడు జైలు కు పోతాడో చెప్పాలి. నలభై ఏళ్లు రాజకీయాల్లో ఉండి చిన్న అమ్మాయి చేతిలో చిత్తు గా ఓడిపోయినా సిగ్గు రాలేదా ? బీఆర్ ఎస్ లో ఉన్న ఎర్రబెల్లి కి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తున్నాయి.. మా ఎమ్మెల్యేలు గురించి ఎర్రబెల్లి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఇప్పటికే మీ వాళ్లు10 మంది పోయారు. మిగిలిన వారినైనా కాపాడుకో. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ను ఓర్వలేకనే ఎర్రబెల్లి విమర్శలని అన్నారు.కులగణన, ఎస్సీ వర్గీకరణ ఒకే సారి చేసిన ప్రభుత్వం మాది. మా ప్రభుత్వం స్థిరంగా ఉంది. అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. బండి సంజయ్ కేంద్ర మంత్రి హోదాలో ఉండి రాహుల్ గాంధీ పైన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. మోదీ కులం పైన సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడా చులకన గా మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బండి సంజయ్ వక్రీకరించి మాట్లాడుతున్నాడని ఆరోపించారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను అడ్డుకున్న పోలీసులు

**మహబూబాబాద్: పెన్ పవర్:**మాహబూబాబాద్ లో సేవాలాల్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవ జరిగింది. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, తాజా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మధ్య సేవాలాల్ వివాదం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం నాడు మహబూబాబాద్ లో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను పోలీసులు అడ్డుకున్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ గుడి వద్ద కు వెళు ృతుండగా శంకర్ నాయక్
తోపాటు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు , మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత ఏర్పడింది. అక్కడికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ పై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మండిపడ్డారు. నీకు దమ్ము ధైర్యం వుంటే రాజీనామా చేయు మురళి. నువ్వు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా నని అన్నారు. పోలీసులతో అడ్డుకోవాలని చూస్తే ఊరుకోనని ఎమ్మెల్యే మురళి నాయక్ కు వార్నింగ్ ఇచ్చారు.

# పానీపూరి తినడానికి సబ్‌స్క్రిప్షన్.. రూ.99,000 చెల్లిస్తే జీవితాంతం తినొచ్చట!

- పానీపూరీ ప్రియులకు నాగ్‌పూర్ వ్యాపారి ఆఫర్
- ఒకే దఫాలో 40 పానీపూరీలు తింటే రూ.1 చెల్లిస్తే సరిపోతుంది
- లాడ్లీ బెహెన్ యోజన కింద రూ.60 చెల్లించి మహిళలు ఎన్ని పానీపూరీలైనా తినవచ్చు




**హైదరాబాద్ పెన్ పవర్:**ఓటీటీ లాంటి వాటికి సబ్‌స్క్రిప్షన్ మనకు తెలిసిందే. కొన్ని హెూటళ్లలో నెలకు లేదా ఏడాదికి ఒకేసారి బిల్లు చెల్లించి తినవచ్చు. కానీ మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఒక పానీపూరీ వ్యాపారి కూడా ఇలాంటి సరికొత్త ఆలోచన చేశాడు. పానీపూరీ ప్రియులను ఆకర్షించేందుకు వ్యాపారి విజయ్ అద్భుతమైన ఆఫర్ ప్రకటించాడు. పానీపూరీ ప్రియులు ప్రతిసారి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, నెలవారీ, సంవత్సరం, జీవితాంతం పానీపూరీ తినేలా ఒకేసారి చెల్లించేలా సబ్‌స్క్రిప్షన్ తీసుకువచ్చాడు.
జీవితాంతం పానీపూరీ ఉచితంగా తినడానికి రూ. 99,000 చెల్లించాలని ఆఫర్ ప్రకటించాడు. లైఫ్ టైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నవారు ఎప్పుడంటే అప్పుడు, ఎన్ని పానీపూరీలైనా తినవచ్చు. ఈ ఆఫర్‌ను ఉపయోగించుకోవడం కోసం ఇప్పటికే ఇద్దరు డబ్బులు చెల్లించారు. జీవితాంతం ఆఫర్లే కాకుండా మరిన్ని ఆఫర్లు కూడా ప్రకటించాడు. ఒకే దఫాలో 151 పానీపూరీలు తింటే రూ. 21,000 రివార్డ్ ఇస్తానని ప్రకటించాడు.'మహాకుంభ్' ఆఫర్... ఈ ఆఫర్ కింద ఒకే దఫాలో ఒక వ్యక్తి 40 పానీపూరీలు తినగలిగితే రూ. 1 చెల్లించవచ్చు. మరో ఆఫర్ 'లాడ్లీ బెహెన్ యోజన' కింద పానీపూరీ తినడానికి వచ్చిన మహిళలు రూ. 60 చెల్లించి ఎన్నైనా తినవచ్చు. ఇక రూ. 195 చెల్లించి నెలకు అన్‌లిమిటెడ్ పానీపూరీలు తినొచ్చు.

# 'అందమైన చేతి రాత' పై విద్యార్థులకు టి-సాట్ ప్రత్యేక పాఠాలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 15 హైదరాబాద్ పెన్ పవర్:**
అందమైన చేతిరాత కళను విద్యార్థులందరికీ పంచేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రసారం చేయనుంది. ఫిబ్రవరి 16వ తేది ఆదివారం మధ్యాహ్నం 12 నుండి ఒంటి గంట వరకు కాలిగ్రఫీ 'అందమైన చేతి రాత' పై ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్లు టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చేతి రాత సరిగా లేక అనేక ఇబ్బందులు పడటమే కాకుండ, పరీక్షల్లో మార్కులు కోల్పోతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం అనుభవం కలిగిన హ్యాండ్ రైటింగ్ నిపుణుల చే ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రసారం చేయనున్నట్టు సీఈవో వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. జర్మనీ లో విద్యనభ్యసించే
ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి ఇప్పటికే జర్మన్ లాంగ్వేజ్ పై ప్రత్యేక కార్యక్రమాన్ని టి-సాట్ ప్రసారం చేసిందని గుర్తు చేశారు. కాలిగ్రఫి పై సందేహాలకు 040-23540326/726 టోల్ ఫ్రీ నంబర్ 1800 425. 4039 లకు కాల్ చేయాలని సూచించారు.

# పలు చోరీలకు పాల్పడిన ముగ్గురు అరెస్టు

**జగిత్యాల పెన్ పవర్:**
జగిత్యాల జిల్లాలో పలు చోరీలకు పాల్పడ్డ ముగ్గురిని మెట్పల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 6 లక్షల రూపాయల విలువగల ఒక మోటార్ సైకిల్, 30 కిలోల కాపర్ వైర్, 30 వ్యవసాయ కరెంటు మోటార్లు స్వాధీనం చేసుకున్నారు.
ఈసందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ సమక్షంలో అరెస్టు అయిన ముగ్గురిని చూపించి వివరాలు వెల్లడించారు. మెట్ పల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కుంచేపు వెంకటేష్, మల్లాపూర్ మండలం రాఘవపేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సూర్యవంశీ సాయికుమార్, మెట్పల్లి కి చెందిన అబ్దుల్ ఖాదర్ ముగ్గురు మూడు రకాల చోరీలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. తాళం వేసిన ఇళ్ళు, మోటార్ సైకిళ్లు, వ్యవసాయ కరెంటు మోటార్లు లక్ష్యంగా మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్ మండలాల్లో పలు చోరీలకు పాల్పడ్డారని చెప్పారు. చోరీల పై మెట్ పల్లి సబ్ డివిజన్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టగా ముగ్గురు పట్టుబడ్డారని ఎస్పీ తెలిపారు



# మోదీ కులం రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా..?

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా:**
**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**



హైదరాబాద్ పెన్ పవర్:బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదుమతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకంఈ విషయం తెలిసి రాజకీయ లబ్ది పొందాలన ఎకుంటున్నారు.బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి పంపితే కేంద్రాన్ని ఒప్పిస్తారాజాసింగ్ హిందూ ధర్మం కోసం పోరాడే నాయకుడుధర్మ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు.రాజాసింగ్ కు అభ్యంతరాలుంటే అంతర్గతంగా మాట్లాడాలిమీ డియాకు ఎక్కడం సరికాదు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:
రూ.12.75 లక్షల వరకు ఐటీ మినహాయింపుపట్ల టీఎన్జీవో నాయకుల హర్షం బండి సంజయ్ ను సన్మానించిన టీఎన్జీవో నేతలుకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు, అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు,పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే: తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు, ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజ&రుతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు?
అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది, ఆ విషయానికొస్తే రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ ఫథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు. రేవంత్ తీరు కొరివితో తలగోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే, మోదీ బీసీయా కాదా, రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా?
నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే.
బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం. అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని కోరుతున్నా.
కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు.
**రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ,**
ఒక కులానికే బీజేపీలో పదవులిచ్చారని అనడం కరెక్ట్ కాదు. గత ఎన్నికల్లో బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. అట్లాగే అంతకుముందు బీసీనైన నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారు. బీసీ అయిన లక్ష్మణ్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం తోపాటు పార్లమెంటరీ బోర్డు పదవి ఇచ్చింది. బీసీని సీఎం చేస్తానని ప్రకటించింది కాబట్టి ఓసీ అయిన కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. అయినా పార్టీ నియమనిబంధనల ప్రకారం పదవులిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించాలి. అంతే రోడ్డుకు ఎక్కడం సరికాదు. రాజాసింగ్ కు ఇబ్బందులుండొచ్చు. బాధ ఉండొచ్చు. ఆయన కమిట్ మెంట్ ఉన్న నాయకుడు. హిందుత్వవాది. చాలా మంచి వ్యక్తి. అనేక రకాలుగా ధర్మం కోసం పోరాడుతూ ఇబ్బంది పడ్డారు. ఆయన మావాడు ఆయనతో నిన్న మాట్లాడిన ఇకపైనా మాట్లాడతా ఎందుకంటే మా పార్టీ నాయకుడని అన్నారు.

# గండిపేట లో శ్రీ ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న సంగీత దర్శకుడు కోటి దంపతులు

హైదరాబాద్ పెన్ పవర్::రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేటలో గండిపేట గండి మైసమ్మ దేవస్థానాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కోటి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయ పున: ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆయన తన సతీమణితో కలిసి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అతి పురాతనమైన, ప్రాచీనమైన మైసమ్మ అమ్మవారి సమీపంలో అంతే ప్రాచీనమైన స్వామి వారు కొలువై ఉండటం విశేషం. సంకల్పించిన మాత్రానే అత్యంత వేగంగా ఆలయనిర్మాణాన్ని స్వామి అనుగ్రహం చే పూర్తి చేసుకోవడం జరిగింది. అత్యంత మహిమాన్వితమైన చంద్రరేఖ యుక్తమైన విరాజిల్లుతున్న స్వయం వ్యక్తమైన సాలగ్రామ శివలింగాన్ని ముక్తేశ్వర స్వామి నామధేయమున ప్రతిష్టించుకోవడం అదృష్టమని ప్రముఖ సంగీత దిగ్గజం అయిన కోటి పేర్కొన్నారు.
ఆయన ఆలయానికి రావడంతో ఆలయ అధికార యంత్రాంగం సాదరంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమీద ఇంత అద్భుతంగా ఇంత వేగంగా ఆలయాన్ని నిర్మించుకోవడం విశేషమని తెలియజేశారు. ఇంత అద్భుతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించడం నిజంగా ఈశ్వరుని కటాక్ష మహత్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తజనకోటికి ఆయన అభినందనలు చెప్పారు. ఇక్కడికి రావడం తనకు కూడా ఎంతో ఆనందంగా ఉందని, తాను కూడా గండిపేట వాసినేనని చెప్పారు .గండిపేట తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం పట్ల ఆనందంగా ఉందని కూడా చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈశ్వరుని కటాక్షం పొందాలని కోటి గారు హృషి సినీ వరల్డ్ ఛానల్ ప్రతినిధులు ఉప్పు వీరాంజనేయులు మరియు ఆకుల నరసింహా రావుతో మాట్లాడుతూ ఆకాంక్షించారు. ఇంత అద్భుతంగా కొండమీద ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఊహించలేదని , ఇది నిజంగా దైవ సంకల్పం మరియు దేవదేవుల ఆశీర్వాద ఫలితమేనని కోటి వ్యాఖ్యానించారు.

# మస్తాన్ సాయి క్రిమినల్ హిస్టరీ ఇదే: సాఫ్ట్‌వేర్ నుంచి డ్రగ్స్, బ్లాక్ మెయిలింగ్ వరకు..

**హైదరాబాద్ పెన్ పవర్:**మస్తాన్ సాయి.. గత 20 రోజులుగా ఎక్కువగా వినిపిస్తున్న పేరిది. ఇతగాడి పేరెత్తితే.. సినీ ఇండస్ట్రీతో పరిచయమున్న కొందరు అమ్మాయిలు, మహిళలు గజగజ వణుకుతున్న పరిస్థితులు. గతంలో ఇతడిపై డ్రగ్స్ కేసులు ఉన్నప్పటికీ, హీరో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్య పోలీసులకు అందించిన హార్డ్ డిస్క్‌తో ఇతగాడు మరింత ఫేమస్ అయ్యాడు. ఆ హార్డ్ డిస్క్‌లో వందల కొద్దీ అమ్మాయిలు, మహిళల నగ్న వీడియోలు.. విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు తీసుకున్న వీడియోలు బయటపడటం మస్తాన్ సాయి పేరును దేశమంతా పరిచయం చేసింది.

అసలు ఎవరీ మస్తాన్ సాయి..? ఇతడి బ్యాక్ గ్రౌండ్ ఏంటి..? అమ్మాయిలతో పరిచయాలు ఎలా..? నగ్న వీడియోల సంగతేంటి..? రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్యతో ఇతడికున్న సంబంధం ఏంటి..? అనేది చూద్దాం..



### బీ టెక్ చదువు.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

మస్తాన్ సాయి పూర్తి పేరు రావి మస్తాన్ సాయి. స్వస్థలం.. గుంటూరు జిల్లా. బీటెక్ పూర్తి చేసిన ఇతగాడు ఏడాది పాటు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఎలగబట్టాడు. ఆ క్రమంలోనే పబ్‌ల చుట్టూ తిరుగుతూ డ్రగ్స్‌కు బానిసయ్యాడు. చివరకు అదే వ్యాపారంగా మలచుకొని టాలీవుడ్‌కు చెందిన పలువురితో సంబంధాలు పెట్టుకున్నాడు.

అలా వచ్చిన డబ్బుతో ఖరీదైన కార్లలో తిరుగుతూ చూడగానే బాగా రిచ్ క్యాండెట్‌నేలా కనపడేవాడు. ఇంకేముంది..! అమ్మాయిలు అతని మాయలో పడిపోయేవారు. ముఖ్యంగా సినిమాల్లో నటించేందుకు ఆసక్తిచూపే అమ్మాయిలను మస్తాన్ సాయి టార్గెట్ చేసేవాడు. అందుకు సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్ ఇన్‌స్టాగ్రామ్ అతడి ఆయుధం అన్న టాక్ ఉంది.

సినిమా పిచ్చితో అందమైన ఫోటోలు పెట్టే అమ్మాయిలను, మహిళలకు మెసేజులు పంపి గాలం వేసేవాడట. వారు తన వలలో పడగానే నీళ్లు, కూల్‌డ్రింకులు, చాక్లెట్ల ద్వారా డ్రగ్స్ ఇచ్చి.. వారిని లైంగికంగా లోబర్చుకునేవాడు. ఆ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించి.. అనంతరం వారిని బ్లాక్‌మెయిల్ చేసి నచ్చినచోటికి రప్పించేవాడు. అలా వీడియోలు తీసిన వారిలో కొందరిని డబ్బు కోసం ఇతరుల వద్దకు పంపేవాడన్న ఆరోపణలు ఉన్నాయి.

### లావణ్యతో పరిచయం..

2022లో మస్తాన్ సాయికి లావణ్యతో పరిచయం ఏర్పడింది. ఉన్నిత్ రెడ్డి అనే వ్యక్తి మస్తాన్ సాయికి తనను పరిచయం చేశాడని లావణ్య ఒక ఇంటర్వ్యూలో చెప్పింది. ఆ పరిచయాన్ని అడ్డం పెట్టుకొని మస్తాన్ సాయి.. ఇంట్లో పార్టీ ఉందని చెప్పి లావణ్యను ఇంటికి పిలిపించాడు. అలా వచ్చిన ఆమెకు తన బెడ్ రూమ్ వాడుకోమని సలహా ఇచ్చి.. అక్కడ డ్రెస్ మార్చుకుంటుండగా రహస్యంగా వీడియోలు తీశాడు. మరోసారి పార్టీ పేరుతో పిలిచి.. ఆమెకు డ్రగ్స్ ఇచ్చి మత్తులోకి జారుకున్నాక ప్రైవేట్ వీడియోలు తీశాడు. తీరా ఆ విషయం లావణ్యకు తెలియడంతో బెదిరింపులకు దిగాడు. పోలీసులకు చెప్తే వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని వార్నింగ్ ఇచ్చాడు.

ఎలాగోలా రాజ్ తరుణ్‌కు చెప్పి.. మస్తాన్ సాయి దగ్గరున్న వీడియోలు, ఫోటోలు డిలీట్ చేపించుకుంది లావణ్య. కానీ, మస్తాన్ సాయి మరో పతకం ఉన్నాడు. అప్పటికే అవన్నీ హార్డ్ డిస్క్‌లో సేవ్ చేసి ఉంచాడు. ఆ వీడియోలు అడ్డం పెట్టుకొని 2023లో తన సోదరి పెళ్లి ఉందని చెప్పి.. లావణ్యను గుంటూరుకు తీసుకువెళ్లి లైంగికదాడికి ప్రయత్నించాడు. అతని చెర నుంచి తప్పించుకున్న లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు నడుస్తుండగానే లావణ్య- రాజ్ తరుణ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

రాజ్ తరుణ్ తనను మోసం చేశాడని లావణ్య గతేడాది పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని.. ఇప్పుడు హీరోయిన్ మాల్వీ మల్హోత్ర మోజులో పడి తనను వదిలేశాడని లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో, రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య, లావణ్య వర్సెస్ మస్తాన్ సాయి వ్యవహారం బయటకొచ్చింది. మీడియా ముందుకొచ్చిన రాజ్ తరుణ్.. లావణ్య- మస్తాన్ సాయి రిలేషన్‌ను బయటపెట్టాడు. అప్పటికే మస్తాన్ సాయి వీడియోలు తీసిన సంగతి రాజ్ తరుణ్ కు తెలియడంతో లావణ్య మరో టర్న్ తీసుకుంది.మస్తాన్ సాయిపై పోలీసులకు పిర్యాదు చేసింది. అతడు రహస్యంగా తీసిన వీడియోల సంగతి బయట పెట్టింది. రాజ్ తరుణ్ తో విడిపోవడానికి మస్తాన్ సాయినే కారణమని ఆరోపించింది. అతడు ఫోన్ కాల్ లీక్స్ చేయడంతోనే రాజ్ తరుణ్ తో రిలేషన్ బ్రేక్ అయ్యిందని, తన జీవితాన్ని చిన్నాభిన్నం చేసింది మస్తాన్ సాయి అని ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఎలాగూ రాజ్ తరుణ్ దూరమవ్వడంతో.. మస్తాన్ సాయి అరాచకాలు బయటపెట్టాలని లావణ్య నిర్ణయించుకుంది.

తన వీడియోల కోసం అతని ఐప్యాడ్ చెక్ చేసిన సమయంలో.. అందులో వేరే వాళ్ల నగ్న వీడియోలు ఉండటం చూసి ఖంగుతుంది. సమయం కోసం వేచు చూసి అతని వద్ద కీలకమైన హార్డ్ డిస్క్ కొట్టేసి.. పోలీసులకు అప్పగించింది. దాంతో, హైదరాబాద్ పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అమ్మాయిల వీడియోలు తీసి వాటిని బయట పెడతానని బెదిరించి డబ్బు కాజేయడం మస్తాన్ సాయి హాబీగా పోలీసులు నిర్ధారించారు. లావణ్య ఇచ్చిన హార్డ్ డిస్క్‌లో అనేక మంది యువతులకు చెందిన వీడియోలతో పాటు టాలీవుడ్‌కు చెందిన హీరో నిఖిల్ వంటి పలువురు వీడియోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

మస్తాన్ సాయి వికృత చేష్టల్లో మరో కోణమూ వెలుగుచూసింది. అమ్మాయిల నగ్న వీడియోలు తీయడం.. వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజడం అతని పని అనుకున్నారు. కానీ ఆ వీడియోలను విదేశీ అశ్లీల వెబ్‌సైట్లలోకి పంపి లక్షలు ఆర్జించేవాడని తాజాగా వెల్లడైంది. తొలుత వీడియోల తాలూకు ప్రోమోలను అప్‌లోడ్ చేసి.. ఆసక్తి ఉన్నవారు వాటిని క్లిక్ చేయగానే డాలర్లను డిమాండు చేసేవాడట. ఇలా ఒక్కటేమిటి పోలీస్ కస్టడీలో అతడి లీలలు ఎన్నో బయటకొస్తున్నాయి.

### 14 రోజుల రిమాండ్

నగ్న వీడియోలు, డ్రగ్స్ కేసులో కస్టడీ ముగియడంతో.. మస్తాన్ సాయికి రంగారెడ్డి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.దాంతో, పోలీసులు అతన్ని చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. అంతకుముందు కస్టడీ విచారణలో మస్తాన్ సాయి కీలక విషయాలు బయట పెట్టినట్లు తెలుస్తోంది. లభ్యమైన హార్డ్ డిస్క్‌లో దాదాపు 200 మంది అమ్మాయిల న్యూడ్ వీడియోలను వారి వారి పేర్లతో ఒక్కో ఫోల్డర్ పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. వీడియోల్లో ఎక్కువగా వారిపై అత్యాచారం చేసే సమయంలో తీసినవి ఉన్నట్లు సమాచారం. అలాగే మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన డ్రగ్స్ పార్టీలపై కూడా పోలీసులు ఫోకస్ పెట్టారు. డ్రగ్స్ పార్టీకి సంబంధించి వీడియోలో ఉన్న వారందరూ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**హైదరాబాద్ పెన్ పవర్:**గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. గజ్వెల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లోగల మహత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామి ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వెల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మోడీ,రాహుల్ కులాలు తెలియాలంటే దేశవ్యాప్త కులగణన జరపాలి...

**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీల పేరుతో రాజకీయాలు చేయొద్దని మోడీ కులం బయటపడాలన్న రాహుల్ గాంధీ కులం బయటపడలన్న దేశవ్యాప్తంగా బి సి కుల గణన చేయాలని అనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎల్బీ నగర్ లో బొమ్మగోని ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.రాష్ట్రంలో మోడీ కులం ఏంటీ రాహుల్ కులం చెప్పండి అంటూ ఆ పార్టీల నాయకుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చ నడుస్తుంది అని వీరి కులాలు తెలియాలి అంటే దేశవ్యాప్త కులగణన చేపడితే తెలుస్తుంది. అన్నారు నిజంగానే బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే దేశవ్యాప్త కులగణగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.బీసీ కులాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజసింగ్ బీసీ వాదం కంటే ఎక్కువ హిందు వాదంపైన పనిచేస్తాడు. ఆయన బీసీ బిడ్డ అయినందుకు ఆ పార్టీ ఆయనను నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉన్నత పదవులు రాజాసింగ్ లాంటి ఓ బిసి బిడ్డను ఎందుకు ఇవ్వరు అన్నారు.కమ్యూనిస్టు ఉద్యమాలు జరూపుతూనే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహోనీయుడు ధర్మభిక్షం అన్నారు.